

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** పాపులర్ కంప్యూటర్ గేమ్ 'టెట్రిస్'లో నిన్‌టెండో విభాగంలో 'కిల్ స్క్రీన్' వరకు చేరుకున్న తొలి వ్యక్తిగా రికార్డు సాధించిన అమెరికాకు చెందిన 13 ఏండ్ల బాలుడు ఎవరు?

**2** ఫ్రాన్స్‌కు వలస వచ్చే విదేశీయుల కోసం అక్కడి ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన 'ఇమిగ్రేషన్ చట్టం' వివాదాస్పదమైంది. దీంతో పదవికి రాజీనామా చేసిన ఫ్రాన్స్ ప్రధాన మంత్రి ఎవరు?

**3** దక్షిణ అమెరికా ఖండంలోని కొలంబియా దేశంలో సగం ఆడ, సగం మగ లక్షణాలు ఉన్న విచిత్రమైన పక్షిని ఇటీవల పరిశోధకులు గుర్తించారు. దాని పేరేంటి?

**4** ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం 2023లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ వృద్ధిలో దేశంలోనే మొదటి రెండు స్థానాల్లో నిలిచిన నగరాలు ఏవి?

**5** సుదీర్ఘ చరిత్ర కలిగిన టెస్ట్ క్రికెట్ పోటీల్లో ఇటీవల భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ అతి తక్కువ బంతుల్లో ముగిసిన ఆటగా రికార్డు సాధించింది. భారత్ విజయం సాధించిన ఈ టెస్ట్‌లో రెండు జట్లు కలిసి ఆడిన మొత్తం బంతులెన్ని?

**6** గత ఏడాది చివర్లో దుబాయ్‌లో వాతావరణ మార్పుల గురించి 'కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్-కాప్ 28' సదస్సు జరిగింది. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన సంగీత కచేరీలో 9 గంటల్లో 140 పాటలు పాడి, ఒక కచేరీలో ఎక్కువ పాటలు పాడిన వ్యక్తిగా గిన్నిస్ రికార్డు సాధించిన ప్రవాస భారతీయురాలు ఎవరు?

**7** జనవరి 2 నుంచి జనవరి 15 వరకు రాజస్థాన్‌లోని థార్ ఎడారిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో కలిసి భారతదేశం తొలివిడత సైనిక విన్యాసాలు చేపట్టింది. వీటిని ఏ పేరుతో నిర్వహించారు?

**8** ప్రపంచ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే పురస్కారాల్లో గోల్డెన్ గ్లోబ్ అవార్డ్ ఒకటి. అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో జరిగిన 81వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తమ చిత్రంతోపాటు అత్యధిక విభాగాల్లో అవార్డులు గెలుచుకున్న సినిమా ఏది?

**9** ఇటీవల బంగ్లాదేశ్ పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ విజయం సాధించింది. ఈ పార్టీ తరపున బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ కూడా పార్లమెంటులో అడుగుపెట్టాడు. అతను ఎవరు?

**10** ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డు కోసం దేశవ్యాప్తంగా సుమారు 17 వేల నామినేషన్లు వెళ్లగా, వాటినుంచి వడపోత అనంతరం దేశంలోనే ఉత్తమ ఠాణాగా మొదటి స్థానం దక్కించుకున్న పోలీస్ స్టేషన్ ఏది?




## జవాబులు

1. విల్లీస్ గిబ్సన్
2. ఎలిజబెత్ బోర్న్ (2022లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు)
3. గ్రీన్ హనీ క్రీపర్
4. చెన్నై, హైదరాబాద్
5. 642 బంతులు
6. సుచేత సతీశ్
7. డెజర్ట్ సైక్లోన్
8. ఓపెన్‌హైమర్
9. షకీబుల్ హసన్
10. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్